3. నాతోడ రాత్రింబగళ్లు
నీ వుండి నడిపించుము
నీవు నాతో లేకుండినఁ
జీవింపఁ జావఁజాలను.
4. నేఁడు నీ దివ్య వాక్యము
వినిన పాపు లెల్లరిన్
క్షమించి గుణపఱచి
నీ మందలోకిఁ జేర్చుము.
5. రోగిని స్వస్థపఱచి
బీదలను పోషించుమీ
దుఃఖించువారి దుఃఖముఁ
బాపి యానంద మియ్యుము.

– జాన్ కెబిల్

అను: జేకబ్ చేంబర్లేన్

## 55 *Day is dying in the west*

1. ప్రొద్దు గ్రుంకుచున్నది
సద్దణంగుచున్నది
యాకసంబు దివ్వెలు
లోకమున్ వెల్గింపఁగా
స్తుతించుఁడి.
॥ శుద్ధ, శుద్ధ, శుద్ధ
సర్వేశుఁడా
యిద్ధరాకాశంబులు
సన్నుతించుచున్నవి
సర్వోన్నతా ॥
2. జీవితాంతమందున
నీ విచిత్ర జ్యోతులఁ
జూచుచుండఁగాను మా
కీవొసంగు నీ కృపఁ
నిత్యోదయం.
3. నిన్ను గోరువారము
నన్ను తేశ నీ దరిఁ
మమ్ముఁ జేర్చుకొమ్ము నీ
విమ్ము నిత్య సౌఖ్యముఁ
స్తోత్రం నీకు.

– మేరీ లాల్ బరీ

అను: ఒంగోలు దావీదు

## 56 *Abide with me, fast falls the eventide*

1. రాత్రియయ్యెన నెైడఁబాయకు
ధాత్రిపైఁ జీఁకటులుఁ గ్రమ్మెను
సహాయ మేమి లేనివారికి
సహాయుఁడా, నన్బాసిపోకుమీ.
2. ఏకాలంబైన నీ సహాయము
లేక పిశాచిన్ గెల్వఁజాలను
నీకంటె నాకు లేదుగా
లోక ప్రకాశుఁడా, నన్బాయకు.
3. నా చెంత నీవు చేరియుండఁగ
ఏ చింతయైన నన్ను సోకునా
ఏ శత్రువైన నన్ను గెల్చునా?
నా శైలమా, నన్బాసి పోకుమా.



4. సమృద్ధుఁడు సహాయుఁ డాయెను
ఓ మృత్యువా నీ ముల్లు గెల్చునా?
సమాధి నీకు జయమబ్బునా?
మా మధ్యమున్ సర్వేశ పాయకు.
5. రేవు నేఁ జేరఁబోవు వేళలోఁ
కావుమయ్యా నీ దీప్తిఁ జూపుచుఁ
చావు జీవంబులందు నైనను
నీవు తోడై నన్బాసిపోకుము.

– హెన్రీ ఫ్రాన్సిస్ లైట్

అను: ఆల్ ఫ్రెడ్ త్యాగరాజు పామర్

## 57 *Saviour, again to Thy dear Name we raise*

1. ఓ రక్షకా, నీ దివ్య నామము
ఐక్యంబుతోను స్తుతియింతుము
ఆరాధనాంత మెందు వేళయం
దను గ్రహించు నీదు దీవెనఁ.
2. గృహంబుఁ జేర నాత్మ శాంతిని
ఒసంగి మాతో నుండుము సదా
ఇచ్చట సేవఁ జేయు మమ్మును
పాపంబుఁ జేయకుండఁగాయుము.
3. మా చుట్టు నుండు మబ్బునఁ ప్రభో
నీ దివ్యకాంతిన్ మాకు నియ్యుమా
పాపాంధకా బాధ నుండి నీ
బిడ్డల మైన మమ్ముఁ బ్రోవుమా.

– జాన్ ఎల్లెర్టన్

అను: బర్నార్డ్ లూకాస్

# ప్రభు దివసము

## 58 ప్రభు దినము

రా – యదుకుల కాంభోజి తా – ఆది

ఇది యెహోవా కలిగించిన దినము = సుదివసంబునను – జొప్పుడు గడియలు – కొదువలేని దయ – గుల్కెడు వానివి ॥యిది॥

1. మోక్షము భూమియు స – మ్మోద మంది నుతు – లక్షరు గద్దె చుట్టు – నాక్రమింతురు గాక ॥నిది॥
2. అతఁడీ దినమం – చంత మొందు నర = వితతి నుండి వే – వేగ వచ్చెను॥ ఇది॥
3. ఆ పిశాచ రా – రాజ్యంబు కూలినది = ఆ పరేశు విజ – యము లీ దినమున ॥నిది॥